నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★అక్షయ హోంకేర్‌లో పని చేయుటకు (స్త్రీ/పు) కావలెను. వంట, ఇంటిపని, బేబీకేర్, పేషెంట్ కేర్ 24 గం॥. ఉచిత వసతి, భోజనం. జీ॥ 15-20 వేలు. 9063088701, 8341149909.
NT-313123

★హైదరాబాద్‌లో వృద్ధులను వారి ఇంట్లోనే ఉండి చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీతం: 14-25 వేలు. ఏజెంట్ కమీషన్: 3-5 వేలు. 20-50 సం॥. హేమ హోంకేర్: 7330746999.
NT-320941-All

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

CHANGE OF NAME

★I, KANDHI NAVEEN, S/o. Madhava Reddy, R/o. 3-37, Alugunur, Thimmapur, Karimnagar, T.S. Changed My Name as KANDHI NAVEEN REDDY, S/o. Madhava Reddy.
NT-313037

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# మావోయిస్టుల కలకలం

- ఇందారంలో ఇద్దరి అరెస్ట్
- టెక్నికల్ టీం సభ్యులుగా గుర్తింపు
- నగదు, నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం
- రామగుండంలో వివరాలు వెల్లడించిన సీపీ రెమారాజేశ్వరి


వివరాలు వెల్లడిస్తున్న రామగుండం సీపీ రెమా రాజేశ్వరి

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 2: నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సీనియర్ సెంట్రల్ టెక్నికల్ సభ్యులు పోలీసులకు చిక్కారు. కొన్ని నెలలుగా మంచిర్యాల జోన్ జైపూర్ ఠాణా పరిధిలోని ఇందారంలో నివాసం ఉంటూ మావోయిస్టు కార్యకపాలను విస్తరిస్తున్న ఆ ఇద్దరు దంపతులను అరెస్ట్ చేసి కటకటాల్లోకి నెట్టారు. ఈ మేరకు శనివారం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం సీపీ రెమా రాజేశ్వరి విలేకరులతో వివరాలు వెల్లడించారు. మంచిర్యాల జిల్లా ఇందారంలోని ఓ ఇంట్లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ టెక్నికల్ టీమ్ క్యాడర్ డీ గంగాధరరావు అలియాస్ నర్సన్న అలియాస్ బక్కన్న అలియాస్ వెంగోదా దాతోపాటు అతని భార్య భవానీ అలియాస్ సుజాత అలియాస్ శ్యామల ఉన్నట్లు సమాచారం మేరకు ప్రత్యేక పోలీసు బృందం దాడులు చేసినట్లు చెప్పారు. ఇంట్లో ఉన్న వారిద్దరినీ అదుపులోకి తీసుకొని, ఠాణాకు తరలించినట్లు వివరించారు. వారి వద్ద రూ.లక్షా 57వేల 900, నగదు, పాన్‌కార్డు, ఏటీఎం కార్డు, రెండు ఆధార్‌కార్డులు, బ్యాంకు పాస్‌బుక్, రెండు మొబైల్ ఫోన్లు, ఆరు మెమోరీ కార్డులు, ట్యాబ్, రెండు పెన్‌డ్రైవ్‌లు, రెండో సెషన్ రిజల్యూషన్ పేపర్‌లు, పార్టీకి చెందిన రాష్ట రెండో ప్లీనరీ తీర్మానాల పేపర్లు, ఆరో సెషన్ పేపర్లను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు వివరించారు.

**నర్సన్న, భవానీ నేపథ్యం**

ఆంధ్రప్రదేశ్‌లోని అంబేద్కర్ కోనసీమ జిల్లా డెల్టా గన్నవరం మండలం నరేంద్రపురానికి చెందిన దొంగ గంగాధరరావు మావోయిస్టు పార్టీలో సాంకేతిక విభాగంలో కేంద్ర కమిటీ సభ్యుడు. 1969లో వైజాగ్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ చదివాడు. ఆ తర్వాత వివాహం చేసుకున్నాడు. భార్య భవాని, ఒక కూతురు ఉంది. 1972లో జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి ఆస్బెస్టాస్ తయారీ ప్రవేటు కంపెనీలో చేరి 1980 వరకు పనిచేశారు. అక్కడ మావోయిస్టు పార్టీ సిటీ కమిటీ ఆర్గనైజర్ విశ్వంతో పరిచయంతో పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై మావోయిస్టు పార్టీలో చేరాడు. అనంతరం పార్టీ యూజీలో చేరగా, 2000 సంవత్సరంలో కేంద్ర కమిటీ సాంకేతిక విభాగం బాధ్యతలు అప్పగించింది. ఆయుధాలు, పేలుడు పదార్థాల తయారీ దారుడిగా పనిచేశాడు. పది నెలల క్రితం కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న ఆదేశాల మేరకు ఆయన భార్య భవానీ డీవీసీఎం సీపీఐఎం డీకే ఎస్‌జడ్‌సీ- సీఐఈ మావోయిస్టు పార్టీ అభివృద్ధి కోసం పార్టీ అర్బన్ నెట్‌వర్క్, పార్టీ నిధుల కోసం, పార్టీలోకి యువతను ప్రేరేపించడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం, ఇతర ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాల కోసం రెండు, మూడేళ్లుగా తెలంగాణ, ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్టాల్లో తిరుగుతున్నారు. పది నెలల క్రితం మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఇందారం గ్రామానికి వచ్చారు. జల్లంపెల్లి బక్కయ్య, జల్లంపెల్లి లక్ష్మి పేర్లతో నకిలీ ఆధార్‌కార్డులు, పాన్‌కార్డులు సృష్టించుకొని గ్రామంలో స్థలం కొనుగోలు చేసి చిన్న ఇల్లు నిర్మించుకున్నారు. అప్పుడప్పుడూ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సిరొంచకు వెళ్లి మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడు చంద్రన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు భాస్కర్, బండి ప్రకాశ్, బడే చొక్కారావు అలియాస్ దామోదర్‌తో సమావేశమవుతున్నారు. తెలంగాణ ఒడిశా, చత్తీస్‌ఘడ్ రాష్టాల్లో రెండు, మూడేళ్లుగా తిరుగుతూ పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. కొద్ది నెలల క్రితం ఇందారం గ్రామానికి వచ్చారు. వీరికి కమాన్‌పూర్ మండలం పెంచికల్ పేటకు చెందిన మావోయిస్టు సానుభూతిపరుడు చిప్పకుర్తి శ్రీనివాస్ సాయం చేసినట్లు తెలిసింది. కాగా, శ్రీనివాస్ పరారీలో ఉన్నట్లు సీపీ తెలిపారు. వీరిపై జైపూర్ పోలీస్‌స్టేషన్‌లో సెక్షన్ 240, 120(బీ) డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ 10, 13,18,18(బి) అసాంఘిక కార్యకలాపాల నిర్మూలన చట్టం 1867 ప్రకారం కేసు నమోదు చేసినట్లు సీపీ తెలిపారు. కాగా, గంగాధర్‌రావుపై రూ.20లక్షలు, భార్య భవానీపై రూ.4లక్షల చొప్పున రివార్డు ఉందని, గతంలోనే ప్రభుత్వం ప్రకటించినట్లు చెప్పారు.

## అమెరికాలో యువకుడి ఆత్మహత్య

- తుర్కలమద్దికుంటలో విషాదం


వెలిచాల అనిల్ (ఫైల్)

పెద్దపల్లి కమాన్, డిసెంబర్ 2 : పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన వెలిచాల అనిల్(24) అమెరికాలో నవంబర్ 27న ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అనిల్ హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేసి అమెరికా వెళ్లాడు. లాస్ ఏంజిల్స్‌లోని ఓ రెస్టారెంట్‌లో ఉద్యోగం సంపాదించాడు. ఈ క్రమంలో కొన్ని కారణాల వల్ల అనిల్‌ను ఉద్యోగం నుంచి తొలగించారు. దీంతో మనస్థాపం చెందిన అనిల్ తన రూమ్‌లో ఉరేసుకున్నట్లు పేర్కొన్నారు. తమ కొడుకు మృతదేహాన్ని స్వగ్రామం తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సహాయం అందించాలని అనిల్ తల్లిదండ్రులు కోరుతున్నారు.

## జూడో సంగ్రామానికి సుల్తానాబాద్ రెడీ

- ఈ నెల 5,6 తేదీల్లో రాష్ట్రస్థాయి క్రీడలు
- వివిధ ప్రాంతాల నుంచి 300 మంది రాక


సుల్తానాబాద్: రాష్ట్రస్థాయి జూడో పోటీల పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘ సభ్యులు

సుల్తానాబాద్, డిసెంబర్ 2: క్రీడాకారులకు, క్రీడా వేదికలకు నిలయమైన సుల్తానాబాద్‌లో రాష్ట్ర స్థాయి జూడో సంగ్రామానికి సిద్ధమైంది. ఈ నెల 5, 6న సుల్తానాబాద్‌లోని ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో రాష్ట్రస్థాయి జూడో సబ్-జూనియర్ విభాగంలో బాలబాలికలకు పోటీలు నిర్వహించనుండగా, అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా జూడో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మాటేటి సంజీవ్, సిలివెరి మహేందర్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్తాల రవీందర్ పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం విలేకరులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఆత్మస్థైర్యానికి, ఆత్మవిశ్వాసానికి జూడో క్రీడ దోహదపడుతుందన్నారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలకు సుల్తానాబాద్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. పోటీలకు రాష్ట్రంలోని దాదాపు 300 మంది క్రీడాకారులు, 50 మంది అధికారులు పాల్గొంటారని తెలిపారు. వీరందరికీ ఉచిత భోజన, వసతి సౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలబాలికల విభాగాల్లో మొత్తం 18 వెయిట్ కేటగిరీలలో 72 పతకాలకు పోటీలను జరుగనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీల్లో బంగారు పతకాలను సాధించిన క్రీడాకారులను ఈ నెల 15 నుంచి 18 వరకు కేరళ రాష్ట్రంలోని కొచ్చిలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఇక్కడ పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణప్రియ, సుల్తానాబాద్ క్రీడా సమాఖ్య కార్యదర్శి దాసరి రమేశ్, మాజీ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి అంతటి శంకరయ్య, కుమార్ కిషోర్, యెల్లె రాజు, పీఈటీలు ఇక్బాల్, సత్యానారాయణ, శివ ఉన్నారు.

## కౌంటింగ్ సిబ్బంది రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

సిరిసిల్ల కలెక్టరేట్, డిసెంబర్ 2 : శాసనసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా కౌంటింగ్‌కు సంబంధించి రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయింది. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ హాలులో ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ పరిశీలకులు డా.జగదీశ్ సోన్‌కర్‌తో కలిసి కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు. సాధారణ పరిశీలకులు డా.జగదీశ్ సోన్‌కర్, కౌంటింగ్ పరిశీలకులు ఉదయన్ సిన్హా, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమక్షంలో ర్యాండమైజేషన్ పూర్తయింది. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యానాయక్, నోడల్ అధికారి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్నరాజన్నసిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్ల గడువు పెంపు

కరీంనగర్ కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 2 : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ 2023-2024 సంవత్సరానికి పదో తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తు చివరి గడువు డిసెంబర్ 11, 2023 వరకు పొడిగించినట్లు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ పీవీ శ్రీహరి తెలిపినట్లు కరీంనగర్ విద్యాశాఖ అధికారి సీహెచ్‌వీఎస్ జనార్ధన్ రావు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ చల్వాజీ నాగేశ్వర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవేశం కొరకు ఆన్లైన్ దరఖాస్తు https://www.telanganaopen school. org/. ద్వారా చేసుకుని, అవసరమయి నధ్రువీకరణ పత్రాలతో ఆయా పాఠశాలల్లో అందజేయాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.